

# మనం
చిత్తూరు | తిరుపతి
బుధవారం 18, జూన్ 2025
4 పేజీలు



# కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు

**సిఎం చంద్రబాబు ఆదేశం**





కుప్పం జూన్ 17 మనం న్యూస్: కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చ లేదని మహిళపై దాడి మహిళను చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులుకుప్పం నియోజకవర్గంలో జరిగిన ఘటనపై ఇప్పటికే జిల్లా ఎస్పీతో మాట్లాడిన సిఎం చంద్రబాబు నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని తెలిపిన జిల్లా ఎస్పీ మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశంఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని ఆదేశించిన ముఖ్యమంత్రిబాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశంమహిళ పై దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు

**చెట్టుకు కట్టేసి వేధించడం బాధాకరం: ఎమ్మెల్సీ**

కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప సతీమణి శిరీష ను వడ్డీ వ్యాపారి సోమవారం నారాయణపురంలో చెట్టుకు కట్టివేసి వేధించడం బాధాకరం. ఈ విషయంపై బాధితురాలు శిరీష తో రాష్ట్ర హోం మంత్రి శ్రీమతి అనిత గారితో మాట్లాడించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యనారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో ఆమె కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగింది. వడ్డీ వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బాధితురాలి కుమారుడు, కుమార్తె లకు సంబంధించి విద్యాభ్యాసాలకు తెలుగుదేశం పార్టీ పూర్తి బాధ్యత తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు

**మహిళపై జరిగిన దారుణ దాడిఘటన పై స్పందించిన** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

కుప్పంమండలంనారాయణపురం గ్రామంలో మహిళపై జరిగిన దారుణ దాడి ఘటనపై జిల్లా ఇంచార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా స్పందించారుఒక మహిళను చెట్టుకు కట్టేసి హింసించడం వంటి అమానుష చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టంగా చేశారు.బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తాం. నిందితుడిని ఇప్పటికే అరెస్ట్ చేయడం జరిగిందని- ఘటనపై జిల్లా ఎస్పీతో ఫోన్ మాట్లాడిన మంత్రి, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచనమహిళల భద్రత మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం.జిల్లా అధికారులు, పోలీసు విభాగం వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉండాలని, అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినారు

**మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన పై కుప్పం డీఎస్పీ పార్ధసారథి**

కుప్పం సంబంధించి నారాయణపురం గ్రామంలో అప్పు చెల్లించలేదని మహిళలను చెట్టుకు కట్టేసిన ఘటనపై డీఎస్పీ పార్ధసారథి మాట్లాడుతూమునెప్ప, రాజా, వెంకటమ్మ, జగదీశ్వరి అనే నలుగురు బాధిత మహిళ శిరీషను చెట్టుకు కట్టి, కొట్టారువాట్సప్ లో ఫోటో రాగానే, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు..మహిళ పై దాడి చేసిన నలుగురిని అరెస్ట్ చేశామని నలుగురి పై అటెంప్ట్ టూ మర్డర్ కేసు నమోదు చేశాం శిరీష తమ పిల్లలకు తీసి తీసుకోవాలని సోమవారం గ్రామానికి వచ్చింది.. శిరీష పై మునెప్ప కుటుంబీకులు దౌర్జన్యం చేసి, అడ్డుకొని చెట్టుకు కట్టివేశారు ఆర్థిక లావాదేవీల వల్లే ఈ ఘటన చోటుచేసుకుంది.. రాజకీయాలకు సంబంధం లేదని కుప్పం సబ్ డివిజన్ పరిధిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం బాధిత మహిళ శిరీష పై దాడి చేసిన నలుగురిని రిమాండ్ కు తరలిస్తున్నాం అన్నారు

# ఏపీ సీఎం సొంత నియోజకవర్గంలో మహిళలకు రక్షణ ఏది?

**వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా కార్యదర్శి గౌహతి సుబ్బారెడ్డి**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం లో గల చిత్తూరు జిల్లా మహిళా కార్యదర్శి మంగళవారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్రమా? రావణ కాష్ట్రమా? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా! రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఏది! సొంత నియోజకవర్గం కుప్పంలోనే ఇలాంటి దారుణం కి ఒడిగట్టడం న్యాయమా అంటూ వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ, వడ్డీ వ్యాపారస్తుని చేతిలో మోసపోయిన వీరి కుటుంబం ఎంతటి అవమానానికి పాలయిందో ఈ సంఘటనను చూస్తే గాని అర్థం కాదు. ఈమధ్య వడ్డీ వ్యాపారులు, చీటీ వ్యాపారులు ఇలాంటి దారుణానికి వడిగడుతున్నారు. పేదవారిని ఆసరాగా తీసుకుని వారం వడ్డీ, నెల వడ్డీ అని పేదవారి కుటుంబాలతో చలగాట మాడుతున్నారని, దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని గతంలో లాగా ఎన్ని చొరవ తీసుకుని ఇలాంటి వడ్డీ వ్యాపారస్తులకు తగిన బుద్ధి తెలపాలని ఆమె కోరారు. అభం శుభం ఎరుగని చిన్నారి కళ్ళ ఎదుట కన్నతల్లిని చెట్టుకు కట్టివేసి సంఘటనలు చూసి కన్నీళ్లు పెడుతున్న చిన్నారి ఏమీ చేయని వయసులో ఇలాంటి సంఘటన చూస్తూ ఉంటే చూసిన వాళ్ళ కళ్ళల్లో కన్నీళ్లు కాదు రక్తం కారుతోంది. మామిడి రైతులు గిట్టు బాటు ధరల కోసం త్వరలో చిత్తూరు జిల్లాకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మార్కెట్ యార్డుకు త్వరలో రానున్న జగనన్న పర్యటన విజయవంతం చేయాలని ఆమె కోరారు. తెలుగుదేశం పార్టీ ఎన్ని ఆటంకాలు సృష్టించిన పర్యటనను విజయవంతం చేసి చూపిస్తామని ఆమె పిలుపునిచ్చారు. త్వరలో పర్యటన తేదీ తెలియజేస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులు ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**తోతాపూరి మామిడి గిట్టుబాటు ధరగా కి.లో రూ.12/- గా ప్రభుత్వం నిర్ణయిచ్చింది**

**మామిడి రైతుల సందేహాలు నివృత్తికి హెల్ప్ లైన్ ఏర్పాటు .**

**08572-242777, 9491077325 నెంబర్ లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు: జిల్లా ఇంచార్జ్ కలెక్టర్**



చిత్తూరు, జూన్ 17: చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, అపోహలను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాదరి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ తోతాపూరి మామిడి కాయల కొనుగోలు ప్రక్రియ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 98 వేల ఎకరాలలో దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి పండిస్తున్నారన్నారని, పంట దిగుబడి క్రమంగా పెరుగుతున్నదన్నారు. జిల్లాలో 35 ప్రొసెసింగ్ యూనిట్ లు ఉండగా అందులో 27 పరిశ్రమలు మాత్రమే మామిడి పండ్ల ప్రొసెసింగ్ చేస్తున్నాయన్నారు. గుజ్జు పరిశ్రమల ద్వారా ప్రతి రోజూ దాదాపు 7 వేల మెట్రిక్ టన్నుల మామిడి ప్రొసెసింగ్ జరుగుతున్నదన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మామిడి దిగుబడి అధిక మొత్తంలో ఉంటున్నదని, 2023 సం.లో సైతం అధిక దిగుబడి వచ్చిందని, ఆ సమయంలో గుజ్జు పరిశ్రమలు అధిక మొత్తంలో మామిడి పండ్ల ప్రొసెసింగ్ చేయడం జరిగిందని, అందులో దాదాపు 40 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఇంకా పరిశ్రమల వద్ద మిగిలి ఉందని అన్నారు. ఈ కారణంగా ఈ సంవత్సరం గుజ్జు పరిశ్రమల నుండి డిమాండ్ తక్కువగా ఉందని, దీనితో మామిడి ధర తక్కువ పలుకుతున్నదన్నారు. మామిడి రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో తోతాపురి మామిడి కి.లో రూ.12/-గా ధర నిర్ణయిస్తూ జూన్ 6న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని, ఇందులో గుజ్జు పరిశ్రమలు రూ.8/-లు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.4/- మద్దతు ధర ను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందని తెలిపారు. 38 ర్యాంపులు, 2 మండీల వద్ద అమ్ముకునే రైతులకు కూడా ప్రభుత్వం రూ.4/- మద్దతు ధర ను అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి జిల్లాలో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. మామిడి కాయల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి ప్రొసెసింగ్ యూనిట్, మండీలు, ర్యాంప్ వద్ద హార్టీకల్చర్, అగ్రి కల్చర్ అసిస్టెంట్ మరియు ఒక వి ఆర్ ఓ తో కూడిన రెండు బృందాలను ఏర్పాటు చేశామని, ఒక బృందం ఉదయం 8 గం. ల నుండి మ.2 గం.ల వరకు, మరొక బృందం మ. 2 గం. ల నుండి రాత్రి 8 గం. ల వరకు తోతాపురి మామిడి రైతుల వివరాలు, వారి ఆధార్, బ్యాంక్ అకౌంటుల వివరాలు, తదితరాలను సేకరించి పంపుతారని, రైతులకు సబ్సిడీ కొరకు ఈ వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలాలకు మండల స్థాయి ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని, ప్రొసెసింగ్ యూనిట్ లు ఎక్కువగా ఉన్న పూతలపట్టు, తవణంపల్లి, గుడిపాల మండలాలకు జిల్లా స్థాయి అధికారులను ఇంచార్జ్ లుగా నియమించి పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను జిల్లా స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు షిఫ్ట్ లలో సిబ్బంది పని చేస్తారన్నారు. జిల్లాలోని మామిడి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా08572-242777, 9491077325 హెల్ప్ లైన్ కు సంప్రదించాలని కోరారు. మార్కెటింగ్ శాఖ ఏ డి, లీగల్ మెట్రాలజీ మరియు డి టి ల ద్వారా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ర్యాంప్ లు, మండీల వద్ద మామిడి కొనుగోలు ధరలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రొసెసింగ్ యూనిట్లు జూన్ 7 నుండి గుజ్జు తయారీ ప్రారంభించాయని, అప్పటి నుండి రైతులు, కొనుగోలుదారులు, ప్రొసెసింగ్ యూనిట్ ల తో జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తున్నదన్నారు. తోతాపూరి మామిడి కొనుగోలు కు సంబంధించి రైతులు ఆందోళనకు గురి కావడం జరుగుతున్నదని, మామిడి ధరను క్రమంగా రూ.6/- కు తగ్గకుండా చూస్తున్నామని, రైతులు గుర్తించాలన్నారు. రైతులు తొందరపడి పక్వానికి పక్వానికి రాని మామిడికాయలు కోసి తీసుకురావడం వల్ల అది పండు మారడానికి ఎక్కువ రోజులు సమయం తీసుకుని ఫలితంగా నాణ్యత తగ్గిపోవడమే కాకుండా

# సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

**మాది పనిచేసే ప్రభుత్వం..**

**సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేస్తున్నాం..**

**తల్లికి వందనం పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేశాం..**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు సుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని ఆయన తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దివాలా తీసినా.., సి.యం.చంద్రబాబు అపార అనుభవం.., పాలనా దక్షతతో తల్లికి వందనం పథకం అమలయ్యిందనీ.., కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని.., ఫలితంగా సర్వత్రా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకనే మాది పనిచేసే ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ఉద్ఘాటించారు.

తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు.

వేసవి సెలవులు ముగిసిన తక్షణం.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ..,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పినట్టుగానే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఓ కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారో.. వారందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి.,జూన్ 12వ తేదీనే.. విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసి, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తున్న మా ప్రభుత్వం పనితీరును , చూసి ఓర్వలేని వైకాపా నాయకులు పనికట్టుకొని పనిచేసే ప్రభుత్వం పై బురదజల్లడం సరికాదని హితవు పలికారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు పని చేయడం శుభపరిణామమన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తాము కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టి నవ్యాంధ్ర నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తామన్నారు



## సీఎం కి పాలాభిషేకం.

శ్రీకాళహస్తి, జూన్ 17,మనం న్యూస్: గత ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల లో ఒకటైన తల్లికి వందనం హామీ ని నెరవేరుస్తూ ఈ నెల పన్నెండవ తేదీన డబ్బులు పిల్లల తల్లుల ఖాతాలోకి జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, కృతజ్ఞతగా స్థానిక 18 వార్డు, పూసల వీధిలోని లబ్ధిదారుల ఇంటి వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులు అని, రాష్ట్రంలో ఉన్న తల్లుల ఖాతాల్లో, తల్లికి వందనపథకం కింద ఒకే రోజు రూ.10 వేల కోట్లు జమ చేసి ఎన్డీయే కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని టీడీపీ నాయకులు కొనియాడారు.



## 207 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశాం

**కమిషనర్ ఎన్.మౌర్య**

నగరపాలక సంస్థ పరిధిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన 207 మందికి టిడిఆర్ బాండ్లను పంపిణీ చేశామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటులో స్థలాలు కోల్పోయిన వారికి పారదర్శకంగా బాండ్లు పంపిణీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని అన్నారు. ఇందులో అందరి దరఖాస్తులు పరిశీలించి ఆన్లైన్ చేశామని అన్నారు. పలు మార్లు టిడిఆర్ కమిటీ సభ్యులు ఆన్లైన్ ద్వారా సమావేశమై అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న వారిని గుర్తించామని అన్నారు. ఈ ప్రక్రియలో ఇప్పటి వరకు 207 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశామని అన్నారు. కాగా మంగళవారం ఆన్లైన్ ద్వారా నిర్వహించిన కమిటీ సమావేశంతో పాటు 187 మందిని ఎంపిక చేశామని అన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇచ్చిన వెంటనే టిడిఆర్ బాండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి మహాపాత్ర, ఏసిపి లు బాలాజి, మూర్తి, ప్లానింగ్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ సీట్లు కేటాయింపు

**డీసీవోగా టి. పద్మజ**



తిరుపతి కలెక్టరేట్ జూన్ 17 (మనం న్యూస్) గురుకుల పాఠశాలకు సంబందించి అర్హులైన విద్యార్థులందరికీ సీట్ల కేటాయింపు చేస్తామని గురుకుల పాఠశాలలు, కళాశాలల జిల్లా కోఆర్డినేటర్ అధికారి(డీసీవో) టి. పద్మజ వెల్లడించారు. మంగళవారం ఆమె డీసీవోగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో జిల్లా డీసీవోగా పనిచేసిన ఆమె నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. విజయవాడ నుంచి గీత తిరుపతికి విచ్చేశారు. అయితే ఇటీవల జరిగిన బదిలీల్లో గీత మళ్లీ విజయవాడకు వెళ్లారు. టి. పద్మజ నెల్లూరు నుంచి తిరుపతికి విచ్చేశారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ ఖాళీలకు సంబందించి నిర్వహించిన పరీక్షల ఆధారంగా మార్కుల ప్రకారం గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని ఆమె తెలిపారు.



## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్

కలికిరి జూన్ 17 మనం న్యూస్ :టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండలంలోని నగిరిపల్లెలోని తన నివాసంలో సమస్యల పై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కారించారు. మరి కొన్ని అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగా ఒక కుటుంబం లో ఎంతమంది పిల్లలున్నా వారి తల్లులకు తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి బ్యాంకు ఖాతా లో నగదు జమజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 వ తేది నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని అన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ తో 16 వేలకు పైగా టీచర్ పోస్టులు బర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20 వ తేదీన అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు.

# జిల్లా కలెక్టరును కలిసి సన్మానించిన తేజో భారత్ వ్యవస్థాపకరాలు కోలా విశాలాక్షీ.



శ్రీకాళహస్తి, జూన్ 17,మనం న్యూస్: తేజోభారత్ వ్యవస్థాపకరాలు కోలా విశాలాక్షీ, కోలా ఆనంద్ దంపతులు మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లను సన్మానించారు. కోలా విశాలాక్షి ఆధ్వర్యంలో గతకొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద మహిళలు, బాలికలకు, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులకు శుభ్రతమైన మంచి ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించడమే కాకుండా అందుకు అనుగుణంగా కావలసిన మెటీరియలను విస్తృతంగా అందరికీ అందజేస్తున్నారు. గత సంవత్సరం 2023%-%2024 సంవత్సరంలో తేజోభారత్ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో 12 నుండి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలు, బాలికలకు అవగాహన కలిగించే 5,200 పుస్తకాలు, శానిటరీ నాప్కిన్ కిట్లను భారీగా పంపిణీ చేశారు.వారికి మంచి విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ గౌరవాన్ని పెంచే విధంగా తేజోభారత్ సంస్థ ప్రోత్సహిస్తుందని కోలా విశాలాక్షీ తెలిపారు. అందులకు అనుగుణంగా ఈ సంవత్సరం కూడా తమ సంస్థ కార్యక్రమాలను ఎక్కువ స్థాయిలో పెంచుతున్నామని కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ గారు మద్దతుతో, తేజోభారత్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి, తిరుపతి గ్రామీణ ప్రాంతాలలో 10,000 మంది కౌమార బాలికలు, మహిళలను చేరుకోవడానికి తేజోభారత్ సంస్థ సిద్ధంగా ఉందన్నారు.కలెక్టరుకి తెలియజేశారు. తదుపరి కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరు ని శ్రీకాళహస్తి కళ%శీ%కారీ పట్టు వస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో కోలా ఆనంద్, కోలా విశాలాక్షీ, కోలా హితేజ్, కోలా వేదాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్

# వైస్ చైర్మన్ డా ఎన్ సునీల్ రాజ్ గారి జన్మదిన వేడుకలు





కుప్పం జూన్17 మనం న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ డా ఎన్ సునీల్ రాజ్ గారి జన్మదిన వేడుకలు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ లో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమములో మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాననికళాశాలలో పరిశోధన, సాంకేతికత ఆవిష్కరణ ల ద్వారా 'పరిశ్రమకు సిద్ధంగా ఉన్న' యువతను సృష్టించడం, వారు తమకోర్సులు పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందగలగే విదంగా విద్యార్థులు ను తీర్చి దిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు . ఈసందర్భంగా ఆయన బి సి ఎన్ విద్యాసంస్థలో పనిచేయుచున్న సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ సామాజిక బాధ్యత మరియుదయ అనేవి రెండు కూడా సమాజంలో శాంతి, సామరస్యం, అభివృద్ధికి దోహదపడతాయని, సామాజిక బాధ్యతను పాటించడంద్వారా, మనం మంచి పౌరులుగా మారతామని, సమాజంలో సుఖశాంతులు నెలకొంటాయని, దయతో కూడిన ప్రవర్తనతో,మనం ఇతరుల జీవితాలను మెరుగుపరచవచ్చుని, వారిని సంతోషపెట్టవచ్చు. ఈ రెండు లక్షణాలను అలవర్చుకోవడంద్వారా, మనం మరింత సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. డా ఎన్ సునీల్రాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో కలిసి కేక్ ను కట్ చేయడం జరిగింది, అనంతరం బి సి ఎన్ విద్యాసంస్థలో పనిచేయుచున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆయనను గజమాలతో సత్కరించారు.తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కుప్పం నియోజకవర్గం లోని సుమారు 50 ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఎస్ ఎస్ సిమరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉత్తమ ప్రతిభ కనబరచినవిద్యార్థులను డా ఎన్ సునీల్ రాజ్ బీసీ ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ గారు మరియు సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్ నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం తో సత్కరించడం జరిగింది. తన జన్మదినోత్సవాన్ని పునస్కరించుకొనివిజలాపురం సోషల్ వేల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ కు, రాళ్లబూదుగూరు సోషల్ వీల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ కు ఆర్ ఓ ఆర్ ప్లాంట్ ను అదేవిధముగారామకుప్పం ట్రైబల్ వీల్ఫేర్ హాస్టల్ కు 30 చైర్స్ ను లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డా మహేష్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులతో కలసి బహుకరించడం జరిగింది మరియు శెట్టిపల్లి లోని విక్టరీ బోర్డింగ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు భోజనంవితరణ చేయడం జరిగింది. తన జన్మదినోత్సవాన్ని పునస్కరించికొని బి సి ఎన్ విద్యాసంస్థ లో విద్యను అభ్యసిస్తున్న 1606మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల వంతున 16.06 కోట్ల గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రకటించారు.ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా .ఎస్ .సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా .ఎస్ .భాస్కరన్, ఆర్ మరియు డి డైరెక్టర్డా .జి ఎన్ . కోదండరామయ్య, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డా మహేష్, ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జగదీశ్ బాబు,లయన్స్ క్లబ్ సభ్యులు, విభాగాధిపతులు, కుప్పం నియోజకవర్గం లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



### తోతాపూరి మామిడి గిట్టుబాటు ధరగా

# కి.లో రూ.12/- గా ప్రభుత్వం నిర్ణయిచ్చిందిలి

**టోకెన్ పద్ధతి ప్రవేశపెట్టడం జరిగింది**

**జిల్లాలోని మామిడి రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

(చిత్తూరు, జూన్ 17.మనం న్యూస్) : జిల్లాలోని తోతాపూరి మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం సాయంత్రం సమయంలో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశా దశ నిర్దేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, రైతులు తీసుకున్న జాగ్రత్తలు వలన మామిడి దిగుబడి పెరిగిందని తెలిపారు.అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, యుక్రేయన్ యుద్ధం వలన మామిడి పల్ప్ ఎగుమతి అనేది చాలావరకు తగ్గిందని అన్నారు. పక్క రాష్ట్రాలైనటువంటి తమిళనాడు కర్ణాటకలో క్రిష్ణగిరి మార్కెట్ నుంచి మార్కెట్ గుజ్జు పరిశ్రమల నుంచి పార్లే ,కోకోకోలా, పెప్సీ కంపెనీ వాళ్లు ఎక్కువగా కొనుగోలు చేశారని తెలిపారు. దాని కారణంగా గత రెండు సీజన్ లోను గుజ్జు నిల్వలు అలాగే ఉండిపోయాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు గుజ్జు పరిశ్రమలు ,రైతులు, రైతు సంఘాల నేతలతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతులకు న్యాయం జరిగేలా మద్దతు ధర కిలోకి 12 రూపాయల కొనుగోలుతో తోతాపూరిని కొనుగోలు చేయలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ వారు రైతులకు చెల్లించాల్సిన ధర 8 రూపాయలు, మరియు 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా ప్రతి రైతు చివరి పంట వరకు అందరినీ ప్రభుత్వము ఆదుకుంటుందని తెలిపారు.

రైతులు ఎలాంటి తొందరపాటు లేకుండా పంట కోత కోయవద్దని అలాగే మామిడి పక్వానికి వచ్చిన తరువాత కోయాలని తెలిపారు. చివరి కేజీ వరకు ప్రభుత్వము ప్రతి రైతుకి నాలుగు రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు మండీలు, ట్రేడర్స్ గుజ్జు పరిశ్రమల దగ్గరికి తొందరపడి వెళ్ళవద్దని దిగుబడు రాకముందే కోతకోయొద్దని తెలిపారు.



# మామిడి రైతుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వానికి కనబడవా?

కలికిరి జూన్ 17 మనం న్యూస్ : గిట్టుబాటు ధర లేక రైతుల అగచాట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో వ్యవసాయ మంత్రి ఇచ్చిన ఆదేశాల అమలు ఎక్కడ?రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ఉద్యమాలు చేపడతాం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మామిడి రైతులు బాధలు రోజు రోజుకు తీవ్రమవుతున్నాయని, మామిడి రైతుల కన్నీళ్లను కూటమి ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మండిపడ్డారు. రైతులు అష్ట, కష్టాలు పడుతున్నారని, సంవత్సరం కాలం పాటు కష్టించి, చమటోడ్చి, శ్రమించి, అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి, మామిడి పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేక, కొనుగోలు చేసేవారు లేక,అన్నదాత కన్నీరు పెడుతున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎయిట్ ప్లస్ ఫోర్ చెప్పిన ఆదేశాలు ఎక్కడ అమలు కాలేదని ఆయన అన్నారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో "జైన్"గుజ్జు పరిశ్రమ వద్దకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర రైతులు మామిడికాయలను ట్రాక్టర్లలో తీసుకెళ్లి నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా, ఫ్యాక్టరీ యాజమాన్యంలో కాని, ప్రభుత్వంలో కాని, కనీస స్పందన లేక పోవడం గమనార్హం అన్నారు . నిద్ర, తిండి లేక రోడ్లపై ఇబ్బందులు పడుతున్న రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నా, ఈ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టి నట్లు కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మామిడి పంటను పూర్తిగా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించపోతే ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు.




# జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం



వెదురుకుప్పం. మనం న్యూస్ జూన్ 17: నమ్మకానికి ప్రతి రూపం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి అని మోసానికి కేరాఫ్ సీఎం చంద్రబాబు అని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి అన్నారు. మంగళవారం వెదురుకుప్పంలో జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎంగా ఉన్న 2019-2024లో చెప్పిన హామీలన్నీ క్యాలెండర్ రూపంలో అమలు చేసినట్లు గుర్తు చేశారు. కూటమి ఏర్పడి ఏడాది కావస్తున్నా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపించారు. అనంతరం వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బట్టే సుబ్రమణ్యం మాట్లాడుతూ సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఏ పథకాన్ని పరిపూర్ణంగా అమలు చేయలేదన్నారు. మామిడి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతులు. ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నట్లు విమర్శించారు. కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బోసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల మోహురిత హామీలు ఇచ్చి ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు మండి పడ్డారు రైతులకు అందాల్సిన వాటిని అందిందలేని దుస్థితిలో ఉన్నట్లు చెప్పారు. వెన్ను పోటు రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రామయ్య, కో- చప్షన్ సభ్యుడు వెంకటేశ్, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, ఎంపీటీసీ హరి విజయ శేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిరంజీవి రెడ్డి.. మండల కార్యదర్శులు బొజ్జా రెడ్డి, వెంకటేశ్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు జగదీశ్, బొమ్మయ్య పల్లి సర్పంచ్ గోవిందయ్య, పురంధర్, మాజీ సర్పంచ్ గోవిందన్, వైఎస్ఆర్సిపి మండల కార్యదర్శి సోంపల్లి వెంకటేష్, సర్పంచులు, రమేష్ రెడ్డి, పెదిరెడ్డి, నాయకులు రాము, సుబ్బయ్య బోయుడు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన వైయస్సార్ మినీ క్లినిక్ సబ్ సెంటర్




పూతలపట్టు జూన్ 17 (మనం న్యూస్) వైయస్సార్ మినీ క్లినిక్ సబ్ సెంటర్ మందు బాబులకు అడ్డాగా మారింది పూతలపట్టు నడిబొడ్డున ఐరోడ్డుకు ఆనుకుని ప్రభుత్వం సబ్ సెంటర్ ఉండేది ఆ భవనం మరమ్మత్తులకు గురి కావడంతో పాత భవనాన్ని పగలగొట్టారు అందులకు సుమారు 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయింది ఇక్కడున్న సబ్ సెంటర్ ను పూతలపట్టు ఆరోగ్య కేంద్రానికి మార్చి వేసినారు మార్పు చేయక మునుపు సెంటర్ నందు ప్రతిపధవారం గర్భిణీ స్త్రీలకు పరీక్షల నిర్వహించేవారు జాతీయ రహదారి కావడంతో పోలియో చుక్కలు అక్కడినుండి వేసేవారు ఇటు నుంచి చెన్నై వేలూరు బెంగళూరుకు వెళ్లే వాహనదారు లునిలిపి పోలియో చుక్కలు వేసుకునేవారు ప్రస్తుతం మంజూరైన 15 లక్షల రూపాయలతో కొంతమేరకు పనులు చేపట్టి ఖాళీగా వదిలేయడం జరిగింది దేనికి తలుపులు, కిటికీలు లేనందున ఉదయం రాత్రి అనే తేడా లేకుండా అక్కడ మందుబాబులకు అడ్డగా మారింది రాత్రి అయిందో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నట్లు సమాచారం ఇప్పటికైనా మంజూరైన నిధులతో ఆ భవనాన్ని పూర్తిచేసి మినీ సెంటర్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఏది

**వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి**

పూతలపట్టు జూన్ 17 (మనం న్యూస్): ఆంధ్ర రాష్ట్ర మా రావణ రాష్ట్రమా? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా! రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఏది! సొంత నియోజకవర్గం కుప్పంలోనే ఇలాంటి దారుణం కి ఒడిగట్టడం న్యాయమా అంటూ వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ మామిడి రైతులు గిట్టు బాట ధరల కోసం త్వరలో చిత్తూరు జిల్లాకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మార్కెట్ యార్డుకు త్వరలో రానున్న జగనన్న పర్యటన విజయవంతం చేయాలని ఆమె కోరారు తెలుగుదేశం పార్టీ ఎన్ని ఆటంకాలు సృష్టించిన పర్యటనను విజయవంతం చేసి చూపిస్తామని ఆమె పిలుపునిచ్చారు త్వరలో పర్యటన తేదీ తెలియజేస్తామని తెలిపారు ముఖ్యంగా రైతులు ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. అభం శుభం ఎరుగని చిన్నారి కళ్ళ ఎదుట కన్నతల్లిని చెట్టుకు కట్టివేసి సంఘటనలు చూసి కన్నీళ్లు పెడుతున్న చిన్నారి ఏమి చేయని వయసులో ఇలాంటి సంఘటన చూస్తూ ఉంటే చూసిన వాళ్ళ కళ్ళల్లో కన్నీళ్లు కాదు రక్తం కారుతో ఉంది

## నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన హర్షిత్ సన్మానించిన డి.ఎస్.పి నరసింహమూర్తి.



శ్రీకాళహస్తి, జూన్ 27,మనం న్యూస్: నీట్ పరీక్షా ఫలితాలలో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన హర్షిత్ అనే విద్యార్థికి 720 మార్కులకు గాను 609 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 22వ స్థానాన్ని సాధించుకున్నాడు. ఈ విద్యార్థిని స్థానిక శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి మంగళవారం అభినందిస్తూ చిరు సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన హర్షిత్ అనే విద్యార్థి నీట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులతో విజయం సాధించడం శ్రీకాళహస్తికే గర్వ కారణమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి హర్షిత్ నీ ఆదర్శంగా తీసుకొని ఆసక్తితో చదివి జీవితములో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, కుసుమ, తమిన్, గురు సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరణ

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి**




తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరాలన్నారు.కళాశాలలో తెలుగు,ఆంగ్లం మాధ్యమాల్లో విద్యా బోధన ఉంటుందన్నారు. విద్యార్థుల ఆసక్తి మేరకు ఎంపీసీ,బైపిసి,హెచ్ఈసీ, సిఈసి,ఎంబైపీసీ కోర్సుల్లో చేరవచ్చు అన్నారు. కళాశాలలో చేరే విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు అందిస్తామన్నారు. ఇదే గాక విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించడానికి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు కళాశాలకు వచ్చి దరఖాస్తులు తీసుకోవచ్చు అని అన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు సంబంధించి తమ అధ్యాపక బృందాలతో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.

## అతిసార సాధారణ జీర్ణ వ్యవస్థ సమస్య మాత్రమే??



అతిసారం సాధారణ జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్య మాత్రమేనని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ చెప్పారు.మంగళవారం అతిసార వ్యాధి నియంత్రణ కార్యక్రమంపై గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ఇందులో ఒక వ్యక్తి సాధారణం కంటే ఎక్కువసార్లు,వదులుగా,నీళ్ళలాంటి మలం విసర్జన చేస్తానన్నారు.ముఖ్యంగా నీళ్ళలాంటి మలం,కడుపు నొప్పి,తిమ్మిరి,వాంతులు (కొన్నిసార్లు),నిర్జలీకరణ వంటివి అతిసార లక్షణాలని ఆయన వివరించారు.అతిసారం రావడానికి అనేక కారణాలు ఉందన్నారు.వీటిలో వైరల్,బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లుతో పాటు కొన్ని ఆహారాలకు అలర్జీ ఉంటుందన్నారు.అతిసారం వచ్చినప్పుడు,ఎక్కువ నీళ్ళు తాగడం,ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణాలు తీసుకోవడం ద్వారా నిర్జలీకరణాన్ని నివారించుకోవచ్చును అన్నారు.ఈ నేపథ్యంలో జూన్ 16వ తేదీ నుంచి జూలై 31 వరకు స్టాప్ డయారియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఇందులో ప్రధానంగా అతిసార వ్యాధి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ ఎంపీహెచ్ఈవో సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ నాగజ్యోతి,స్టాఫ్ నర్స్ వనజ, ల్యాబ్ టెక్నీషియన్ మురళి,ఏఎన్ఎం ఝాన్సీ,ఆశా వర్కర్లు గౌరీ,మునికుమారి,లత తదితరులు పాల్గొన్నారు.

## నేటి గంగమ్మ జాతర



శ్రీకాళహస్తి జూన్ 17 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ ప్రాంతంలో గంగమ్మ జాతర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు మంగళవారం రాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టక్టర్ నందు అమ్మవారిని నిలుపుదల చేసి గ్రామంలో మొత్తం ఊరేగింపుగా నిర్వహిస్తామని భక్తులు తమ ఇంటి వద్దకు రాగానే అమ్మవారికి జంతుబలులతో కర్పూర హారతులతో తమ మొక్కలు చేర్చుకున్నారు ఆలయ వద్ద అమ్మవారిని యధా స్థానములో భక్తుల సౌకర్యార్థం గంగమ్మను ఉంచుతామని ఆలయ కమిటీ తెలిపారు జాతరలో అందరూ స్నేహభావంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జాతరను జరుపుకోవాలని ఎటువంటి తగాదాలకు తావు ఇవ్వద్దని యువతకు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

## కుమారస్వామి ఆలయజీర్ణోద్ధరణ పనులనుపరిశీలించిన ఏ టీ ఎస్.



శ్రీకాళహస్తి, జూన్ 17,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయం విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం జీర్ణోద్ధరణ పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుమంగళవారం పరిశీలించారు. పనులను ఇంకా వేగవంతం చేయాలని కాంట్రాక్టర్కు సూచనలు చేశారు.కార్యక్రమంలో కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణ దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీవారి సురేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, బాలాజీ, భాను, ప్రసాద్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

శ్రీకాళహస్తి జూన్ 17 మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి సన్నిధానంలో నేడు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఆలయ ఈవో బాపిరెడ్డి తెలిపారు సామూహిక అక్షరాభ్యాసం మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఈ కార్యక్రమానికి పట్టణంలోని విద్యార్థులు పాల్గొని దక్షిణామూర్తి స్వామి ఆశీస్సులు తీసుకొని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించినట్లు అలాగే కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన తెలిపారు

## జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శశిధర్ కు ఘన సన్మానం

**ఒలంపిక్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్**



తిరుపతి జూన్ 17 మనం న్యూస్ : తిరుపతి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన శశిధర్ కు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థానిక స్పోర్ట్స్ కార్యాలయంలో జిల్లా స్పోర్ట్స్ అధికారిని శశిధర్ ను తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మరియు ఫుట్బాల్ అసోసియేషన్ అలాగే క్రీడా సంఘాల సభ్యులు ఆయన మర్యాదపురంలో కలిసి దృశ్యాలు వాళ్ళు కప్పి పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంను ఉద్దేశించి స్పోర్ట్స్ ఆఫీసర్ శశిధర్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారునికి అలాగే క్రీడా సంఘానికి అందుబాటులో ఉంటానని ప్రతి క్రీడల పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారుల వారి శ్రమను ప్రతిభను గుర్తించి వారి అభివృద్ధికై సహకరించి అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు.. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై. ప్రవీణ్,అలాగే అసోసియేషన్ కార్యదర్శి ఆర్ . శ్రీధర్, మరియు కోశాధికారి సాయికుమార్, మరియు ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డప్ప , శాప్ కోచ్ లు మాలిని , ఆది , ప్రేమ్ , గోపి , హరి , హిందూజా తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## మామిడి రైతుల కష్టాలను ప్రభుత్వం తీర్చాలని.. వైసిపి యువ నాయకుడు శ్యామ్ డిమాండ్



ఎస్ఆర్ పురం జూన్ 17 మనం న్యూస్... కూటమి ప్రభుత్వంలో మామిడి రైతులకు కష్టాలు తప్పడం లేదని వైఎస్ఆర్సీపీ పార్టీ యువ నాయకుడు శ్యామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే మామిడి రైతులకు తీవ్ర నష్టం జరగతా ఉందని, మామిడి రైతుల కష్టాలను పట్టించుకునే నాయకుడే లేక రోడ్డు ఎక్కిన పరిస్థితి ఈరోజు నెలకొంది అన్నారు. గత ప్రభుత్వంలో తోత పూరి 20000 30,000 40 వేలకు అమ్మి రైతులు లాభాల్లో పుంజుకొని సంతోషంగా ఉన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఇటీవలే రైతులు సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతులకు ఏ న్యాయం చేశారని ప్రశ్నించారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన సీఎం చంద్రబాబు సైతం జిల్లా ప్రజల కష్టాలను గాలికి వదిలి యోగా ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రతి ఏటా రైతులు మామిడి పంటలో లక్షలు ఖర్చు చేసి కోత కి వచ్చే సమయంలో రేటు లేక రోడ్డుకే పరిస్థితి ఈ ప్రభుత్వంలో నెలకొనిందని ఆరోపించారు. స్థానికంగా ఉన్న ఫ్యాక్టరీల వద్ద లోకల్ లీడర్లు టోకెన్ లలో అడ్డదారులు తొక్కుతున్నారని సామాన్య రైతులకి టోకెన్ లు అందడం లేదని వాపోయారు..

## ప్రజల కోసం సేవ చేసే వ్యక్తి గంగారపు గోపి



టిడిపి సీనియర్ నాయకుడు ఊటల నాగరాజు నాయుడు: పూతలపట్టు జూన్ 17 (మనం న్యూస్): నిత్యం ప్రజల సేవ కోసం పాటుపడి వ్యక్తి వావిల్తోట మాజీ ఎంపీటీసీ గంగారపుగోపి అని పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోటుగనమ ఊటల నాగరాజులు నాయుడు కొనియాడారు నిత్యం కృషి వలుడు చిత్తూరు టిడిపి పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి అయిన గంగారపు గోపి అని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన సేవ లు ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు పేద బడుగు వర్గాల కోసం పాటుపడే వ్యక్తి గంగారపు గోపికి తన వంతు సహాయంగా 50 వేల రూపాయలు చెక్కులను ఊటల నాగరాజులు నాయుడు ఉదార స్వభావంతో అతని చేతికి అందించాడు

# గంగమ్మకు సరే సమర్పించిన ఆలయ అధికారులు

**ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బృందమ్మ**





శ్రీకాళహస్తి జూన్ 17 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని పానగలనందు అంగరంగ వైభోగంగా నిర్వహించు గంగమ్మ జాతరలో అమ్మవారికి శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుంచి మంగళవారం సరే సమర్పించారు పొన్నాలమ్మ ఆలయం వద్ద నుంచి ఊరేగింపుగా సరే కార్యక్రమం నిర్వహించారు టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ శ్రీకాళహస్తి శాసనసభ్యులు సత్రవాడ మునరామయ్య కుమారుడు సత్రవాడ ప్రవీణ్ కుమార్ కంట రమేష్ ఆలయ చైర్మన్ వేలూరు గుణశేఖర్ పాల్గొని కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు అనంతరం రంగం ఆలయం వద్ద స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అమ్మ గారైన బొజ్జల బృందమ్మ ఆలయమున ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని గంగమ్మను ప్రార్థించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మల్లికార్జున్ రెడ్డి సూపర్డెంట్ హరిబాబు యాదవ్ అర్చకులు అర్ధగిరి స్వామి గ్రామస్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఆడి కృత్తిక లో జీర్ణోదయం చేయాలి

**మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**






శ్రీకాళహస్తి జూన్ 17 మనం న్యూస్ : విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆధునీకరణ ఆధ్యాత్మిక అద్భుతం అని రాబోవు ఆడికృత్తిక లోగా జీర్ణోదయ పనులు పూర్తి చేయాలని శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పేర్కొన్నారు మంగళవారం తన శిష్య బృందముతో అక్కడ తిరుగుతున్న పనులలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయం విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయము జీర్ణోద్ధరణ పనులను భాగంగా గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జీర్ణోద్ధరణ పనులు అన్నిటికీ కూడా వచ్చేనెల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆడికృత్తిక రాబోతుంది.ఆడికృత్తిక లోపల జీర్ణోద్ధరణ పనులను పూర్తి అవుతుందా లేదా పరిశీలించడం జరిగింది అయితే ఇంత పెద్ద పనులను చాలా అద్భుతంగా తీర్చి దిద్దిన కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణ ని హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా గతంలో కొండపైకి రావాలి అంటే మెట్లు మార్గం చాలా అవస్థగా ఉండేదని తెలియజేశారు. అయితే పాలకమండలి ఏర్పాటు అయిన తర్వాత భక్తులు కోసం ఎటువంటి అలుపు లేకుండా మెట్లు మార్గాన్ని ఏర్పాటు చేసాము. అదేవిధంగా దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు సమన్వయం చేస్తుంటే ఇంకా ఎన్నో అద్భుతాలు చేస్తుండొచ్చు తెలియజేశారు. ప్రస్తుతం ఇంకా ఆలయానికి చుట్టుపక్కల గ్రిల్ పనులు పూర్తి చేయాలి. గత టెండర్ లో ఐరన్ గ్రిల్ పెట్టున్నాము కానీ ఐరన్ గ్రిల్ కరెక్ట్ కాదని తెలియజేశారు. అదేవిధంగా స్టీల్ గ్రిల్ ఏర్పాటు చేయాల్సిందిగా తెలియజేశారు.జీర్ణోద్ధరణ పనులను ఎక్కడ పెండింగ్ ఉందో అన్నిటినీ పరిశీలించి రాబోయే ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు లోపల భక్తులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను కోరుకుంటున్నాం. ఇటువంటి అద్భుతమైన ఆలయము మన ప్రాంతంలో తిరుత్తని తర్వాత అంత అద్భుతమైన ఆలయాన్ని నిర్మించడం జరిగింది. కొండపైన సుమారు 2000 మంది భక్తులు ఉండే విధంగా ఏర్పాటు చేశారు. ఎక్కడ కూడా కుమార్ స్వామి కొండపైన తొక్కిసలాట అనేది ఇక ఎప్పటికీ ఉండదు అని తెలియజేశారు. ఈ జీర్ణోద్ధరణ పనులను పూర్తిగా చేసినందుకు అధికారులకు ముఖ్యంగా పెద్దలు గుమ్మడి బాలకృష్ణయ్య కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీవారి సురేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, బాలాజీ, భాను, ప్రసాద్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాల మయం కూటమి ఏడాది పాలన




తిరుపతి జూన్ 17 మనం న్యూస్: చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సాగిస్తున్న కూటమి ఏడాది పాలన వైఫల్యాలు పుట్టగా మారిందని సిపిఎం జిల్లా నేత కందారపు మురళి ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి కార్పొరేట్లకు సంపాదన పందారం చేస్తూ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సిపిఎం ప్రచురించిన బుక్ లెట్ ను సిపిఎం నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నేతలు కందారపు మురళి టి. సుబ్రహ్మణ్యం పట్టణ నేతలు కే. వేణుగోపాల్, మాధవ్, బుజ్జి నరేంద్ర రమేష జయంతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీతో జతకట్టిన టిడిపి జనసేన నేతలు రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి అదాని అంబానీలకు ప్రజల సంపదను కొల్లగొట్టి దారా దత్తం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిరోజు వైసిపి, టిడిపిలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మినహా ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించారని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విభజన చట్టంలో పేర్కొన్నా నిధులు సాధించలేకపోయారని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వివాదాలకు కేంద్రంగా మార్చేశారని, స్వల్ప కారణాలను చూపి మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని అన్నారు. కార్మికులకు పనిగంటలను 10 నుంచి 12 గంటలకు పెంచిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనని కార్మికులకు కనీస వేతనాలను గత 15 ఏళ్లుగా పెంచడం లేదని కష్టజీవులకు కొనుగోలు శక్తి లోపించిందని ప్రభుత్వ విధానాలే దీనికి కారణమని ఆరోపించారు. కార్మికుల పని గంటలు పంచడంలో ఉన్న శ్రద్ధ వారి వేతనాలు పెంచడంలో ఎందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఆదానికి ఆంధ్ర రాష్ట్రాన్ని రాసి ఇవ్వడం మానుకొని ప్రజలు ఎన్నో అంచనాలతో 164 సీట్లు కట్టబెట్టిన వైనాన్ని మరిచిపోకుండా వారి ప్రయోజనాలు కాపాడాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. పెరిగిన ధరలు తగ్గించాలని రైతాంగాన్ని వ్యవసాయ కూలీలను మహిళలను కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం, విద్యుత్ రంగాలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరించిన విధానాలనే చంద్రబాబు నాయుడు అమలు చేయడం సమంజసమా అందుకేనా మిమ్మల్ని ప్రజలు 164 ఎమ్మెల్యేలు ఇచ్చి గెలిపించింది అని తీవ్రస్థాయిలో విమర్శించారు. సిపిఎం ప్రచురించిన కూటమి ఏడాది పాలన పుస్తకాలను విస్తారంగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని ఈ సందర్భంగా కందారపు మురళి తెలిపారు.

# వైభవంగా శ్రీ సుందరరాజస్వామివారి అవతార మహోత్సవాలు





తిరుచానూరు జూన్ 17 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం చేశారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణస్వామివారి ముఖమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. కాగా శుక్రవారం రాత్రి స్వామివారు హనుమంత వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిస్తారు. చారిత్రక ప్రాశస్త్యం : శ్రీసుందరరాజస్వామివారి అవతార మహోత్సవాల పురాణ నేపథ్యాన్ని పరిశీలిస్తే చాలా సంవత్సరాల క్రితం ముష్కరులు మధురైలో ఉన్న అళగిరి పెరుమాళ్ కోయిల్‌ను కూల్చేందుకు ప్రయత్నించారట. ఆ సమయంలో అక్కడున్న అర్చకస్వాములు శ్రీ సుందరరాజస్వామివారి ఉత్సవమూర్తులను తిరుచానూరుకు తీసుకొచ్చారని ప్రచారంలో ఉంది. దానికి తగ్గట్టుగానే స్వామివారి విగ్రహాలు (ఉత్సవర్లు) పురాతనంగా కనిపిస్తున్నాయి. మహంతుల కాలంలో అనగా 1902వ సంవత్సరంలో మూలమూర్తులను తయారుచేసి ప్రతిష్ఠించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తరువాత సుందరరాజస్వామివారికి అనేక ఉత్సవాలు జరిగాయి. స్వామివారిని జ్యేష్ఠమాసంలో శతభిష నక్షత్రం నాడు తిరుచానూరుకు తీసుకొచ్చినందున ఆ రోజు నుండి ఉత్తరాభాద్ర నక్షత్రం నాటికి ముగిసేలా అవతార మహోత్సవాలను టీటీడీ వైభవంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, విఐ రాము, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

**సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు చంద్రబాబు వెన్నుపోటు..**



రాయచోటి జూన్ 17 మనం న్యూస్ రాయచోటివైఎస్ఆర్సిపికార్యాలయంలో జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం చంద్రబాబు వెన్నుపోటు పుస్తకాలను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ వైఎస్ఆర్ సిపి నేతలు. వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ అంటే నమ్మకం టి డి పి అధినేత చంద్రబాబు అంటే మోసం అని ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో తెలిసిందని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష పేర్కొన్నారు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం చంద్రబాబు వెన్నుపోటు పుస్తకాలను వైఎస్ఆర్ సిపి నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలన కూటమి ఏడాది పాలనపై ప్రజలకు అవగాహన కల్పించేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుస్తకాన్ని రూపొందించింద న్నారు గత జగన్ పాలనను ఇప్పటి చంద్రబాబు పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవి కోసం కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారన్నారు వైఎస్ఆర్ సిపి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాషా మాట్లాడుతూ సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలను గుప్పించి ఏడాది పాలనలో కేవలం రెండు పథకాలను మాత్రమే అమలు చేశారని అది కూడా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలకు తలొగ్గి అమలు చేశారన్నారు వైఎస్ఆర్ సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో మ్యానిఫెస్టో ను పవిత్ర గ్రంథంగా భావించి ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి వైఎస్ జగన్ మాట నిలబెట్టుకున్నారన్నారు మాజీ కో ఆప్షన్ సభ్యుడు జాఫర్ అలీ ఖాన్ అన్నా సలీం లు మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలకు ఎటువంటి మేలు జరగడం లేదని మోసపోయినట్లు ప్రజలు గుర్తించారన్నారు కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్ నియోజక వర్గ మేధావుల ఫోరం అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్ లు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రజల పక్షానా ఉంటుందన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసే వరకూ ప్రజల తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి చేస్తూనే ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు ఫైరోజ్ సల్మాన్ మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ.

శ్రీకాళహస్తి, జూన్ 17,మనం న్యూస్. పట్టణంలోని సంత మైదానం పాఠశాల విద్యార్థులకు మంగళవారం స్కూల్ కిట్లను బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ లు అందజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పిల్లలకు నాణ్యమైన బట్టలు షూస్ పుస్తకాలు మోసే బ్యాగు పుస్తకాలను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల తో వారు ఎంఈఓ బాల య్యా చేతులు మీదుగా పిల్లలకు అందించారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు షాకీ ర్యాలీ మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖాదర్ భాషా అస్మత్ గుత్తా విజయ్ నాయుడు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం



వెదురుకుప్పం: మనం న్యూస్ జూన్ 17: క్రీడలతోనే మానసికోల్లాసం సిద్ధిస్తుందని వైఎస్సార్సీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మరకాలకుప్పం రామయ్య, వైద్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కోలారప్రకాష్ అన్నారు.వెదురుకుప్పంలో గత 15 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. ఈసందర్భంగా టోర్నీ విజేతలకు నగదు బహుమతులు ప్రధానం చేశారు. సత్య లెవన్స్ జట్టుకు మొదటి బహుమతిగా రూ.10116, ద్వితీయ బహుమతిగా భారత్ లెవెన్స్ జట్టుకు రూ.6 వేలు నగదు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగేందుకు క షి చేయాలన్నారు. క షి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని స్పష్టం చేశారు. క్రీడాకారుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామీణప్రాంతాల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించడం ద్వారా స్నేహసంబంధాలు బలపడతాయన్నారు.

## వినాయకసాగర్‌లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

**కమిషనర్ ఎన్.మౌర్య**



వినాయక సాగర్ అభివృద్ధి పనుల్లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వినాయక సాగర్ ను, కొర్లగుంట వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో స్విమ్మింగ్ పూల్, గ్లో గార్డెన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాగర్ వాకింగ్ ట్రాక్ నందు పెరిగిన మొక్కలు కత్తిరించి వాకర్స్ కు ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు. అక్కడ ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటాలని అన్నారు. సాగర్ ను పరిశుభ్రంగా ఉంచి, ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ.రవి, డి.ఈ. రమణ, రాజు, వెంకట ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## స్విమ్స్ హాస్పిటల్ నందు కోవిడ్ పై ఉన్నతస్థాయి సమీక్ష





శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటీ ఆధ్వర్యంలో 17.06.2025వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గంటలకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్. వి. కుమార్ గారి అధ్యక్షతన డైరక్టర్ మీటింగ్ హాల్ నందు కోవిడ్ పై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు మాట్లాడుతూ.... స్విమ్స్ హాస్పిటల్ నందు కోవిడ్ పేషెంట్లకు కావల్సిన అన్ని వైద్య సామాగ్రిని మరియు బెడ్లను సిద్ధం చేసుకోవాలని, కోవిడ్ పేషెంట్ల కోసం ఇప్పుడు ఉన్న 6 బెడ్లను మరింత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంతకముందు కోవిడ్ వచ్చినపుడు స్విమ్స్ లో అందరూ చాలా బాగా వైద్య సేవలు అందించారని, ఒకవేళ ఇప్పుడు కూడా కోవిడ్ ఎక్కువ వ్యాప్తి చెందినచో అందరూ వైద్యసేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డా? అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటిండెంట్ డా? రామ్, అనస్థీషియా విభాగాధిపతి డా॥ అలోక్ సమంత్ రే, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా? వెంకటరమణ, కోవిడ్ నోడల్ ఆఫీసర్ డా? భార్గవ్, డాక్టర్ రామకృష్ణ,నర్సింగ్ సూపరింటిండెంట్ డా? సునీత, డి.డి (యన్.టి.ఆర్ వైద్యసేవ) శ్రీమతి ప్రసన్నలక్షి. యం.యస్.డబ్ల్యు ప్రసాద్, ఇన్చార్జ్ ఫార్మాసిస్ట్ బాబు సురేష్, రాజు, ఎ.డి. (స్టోర్స్) రజని, నెట్ వర్క్ ఇంజనీర్. ప్రణయ్ తేజ గార్లు పాల్గొన్నారు.

## ఇక వారు రెగ్యులర్ తహసీల్దారులు



వరదయ్యపాలెం జూన్ 17, మనం న్యూస్, వరదయ్యపాలెం సత్యవేడు మండలాలకు ఇంచార్జి తహసీల్దారులుగా కొనసాగుతున్న ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి, రాజశేఖర్ లను రెగ్యులర్ తహసీల్దార్ లుగా నియమిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు మంగళవారం నుండి రెగ్యులర్ తహసీల్దారులుగా కొనసాగనున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేశారు.

## పురుగులు మందు త్రాగి వివాహిత ఆత్మహత్య



రామసముద్రం, జూన్ 17 మనం న్యూస్:మహిళ మృతికి కుటుంబ కలహాలే కారణమంటున్న వివాహిత కుటుంబీకులు.కుటుంబ కలహాలతో పురుగు మందు తాగి మహిళ ఆత్మ హత్య చేసుకుందని కుటుంబీ కులపోలీస్టేషన్లో పిర్యాదు.తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి మృతురాలి కుటుంబీకులు, పోలీసులను ఆశ్రయించారు.మండలంలోని కాప్పల్లె పంచాయతీ కేంద్రానికి చెందిన సంతోష్ భార్య కె.అహల్య(27) మంగళవారం కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురైంది. టమాటా చెట్లకు కొట్టడానికి తెచ్చి ఇంట్లో ఉంచిన పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందిని, వెంటనే ఆమెను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని సి ఐ సత్యనారాయణ తెలిపారు.

## చిన్నగొట్టిగల్లు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**రోడ్డు భద్రతా నియమాలను కూడా పాటించని మెగా దారుణాలు**



చిన్నగొట్టిగల్లు జూన్ 17 మనం న్యూస్: భాకరాపేట నుండి పీలేరుకు వెళ్తున్న జాతీయ రహదారిలో మార్గమధ్యమాన ఉన్న చిన్నగొట్టిగల్లు చెరువు కట్టపై వెళ్తున్న వాహనం, అదుపు తప్పడంతో ఓ వ్యక్తి అక్కడకక్కడే దుర్మరణం పాలైన సంఘటన చిన్నగొట్టిగల్లు చెరువులో మంగళవారం చోటు చేసుకుంది.కలికిరి కి చెందిన రవి (40), తన స్నేహితులైన మారసానివారి పల్లికి చెందిన శంకర్, ప్రకాష్ భాకరాపేటకు చెందిన రఘుల తో కలిసి భాకరాపేట నుంచి చిన్నగొట్టిగల్లుకు వెళ్తున్న వాహనం , చెరువుకట్టపై అదుపుతప్పడంతో డివైడర్ను డీ కొట్టి చెరువులోకి దూసుకెళ్లింది. సంఘటన స్థలానికి చేరుకున్న భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర తన సిబ్బందితో క్రేన్ సహాయంతో వాహనాన్ని వెలికి తీశారు. అప్పటికే రవి మృతి చెందాడు. మిగిలిన శంకర్ ప్రకాష్ రఘులు తీవ్రంగా గాయాలు పాలయ్యారు. మెరుగైన వైద్య సహాయం కోసం తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు. ఎస్సై రాఘవేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మెగా కంపెనీ పనులకు ఇంకెంత మంది బలి కావాలో మరి ?**

మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చేపడుతున్న రోడ్డు పనులకు భద్రతా నియమాలును చే పట్టకపోవడం వల్లనే చిన్నగొట్టిగల్లు చెరువు ప్రాంతంలో దారుణమైన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలుకావాల్సి వచ్చిందని స్థానికులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చిన్నగొట్టిగల్లు చెరువు కట్టపై చేపట్టిన రోడ్డు పనులుకు కనీసం సూచిక బోర్డులు కూడా లేకపోవడం మెగా కంపెనీ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. గతంలో అదే రొంపిచర్ల మండలానికి చెందిన మహిళను భాకారాపేటకు 4కిలోమీటర్లు సమీపంలో మెగా కంపెనీ కి చెందిన లారీ డీ కొట్టడంతో ఆ మహిళా మృతి చెందింది. ఐతే మెగా కంపెనీ వారు ఆ కేసులో లారీని తప్పించడానికి పడరాని పాట్లు పడ్డారు. ఈ మెగా కంపెనీ నిర్లక్ష్యానికి బలైన మృతిని రవి కుటుంబాన్ని ఈ కంపెనీనే ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

## అనుమానస్పదా స్థితిలో మహిళ మృతి



రామసముద్రం, జూన్ 17 మనం న్యూస్ :మండలంలోని చెంబకూరు పంచాయతీ కేంద్రంలో నీరు లేని బావిలో మహిళ మృతదేహం.వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా మృతరాలు చెన్నారెడ్డిపల్లి కాప్పల్లి పంచాయితీకి చెందిన రెడ్డెమ్మ మతి స్థిమితం లేకుండా తిరుగుతుండేదని గ్రామస్థులు తెలియచేసారు. మంగళవారంగా ఉదయం పొలం పనులకు గాను అటుగా వెళ్తున్న రైతు నీరు లేని బావిలో మహిళా మృత దేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించడంతో హుటా హుటిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మహిళ మృతదేహాన్ని బయటకు తీయించడం జరిగింది. అనంతరం సి ఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ కేసు నమోదు చేసి మహిళా మృత దేహానికి శవ పంచానామ చేయించి అనంతరం మహిళా మృత దేహాన్ని వారి కుటుంబీకులకు అప్పగిస్తామని తెలియ చేసారు.మహిళ మృతికి కారణాలు దర్యాప్తు అనంతరం తెలియ చేస్తామని అన్నారు.

## భవిత పాఠశాలకు ఎఫ్ఎం,యుఎస్ బి హ్యాండ్ మైకు వితరణ... !

**చక్రధర్ బింధుమాదవి దంపతుల**



చంద్రగిరి,జూన్ 17 మనం న్యూస్: స్థానిక భవిత పాఠశాలలోని ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు కె.ఎస్.చక్రధర్ మాధవి దంపతులు ఎఫ్ఎం, యుఎస్ బి,హ్యాండ్ మైక్ వితరణ చేశారు.ప్రత్యేక అవసరాలు గల భవిత పాఠశాలను మంగళవారం ఐఈ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితలో చక్రధర్ బింధుమాదవి దంపతులు కుమార్తె రె.ఎస్.తుషార భవితలో గత నాలుగేళ్ళుగా శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో తమ కుమార్తెతో సహా మరి కొందరు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిత్యం శిక్షణ కొరకు దోహదపడే ఎఫ్ఎం,యుఎస్ బి, హ్యాండ్ మైక్ ను వితరణ చేసినట్లు వివరించారు.అదే విధంగా పిల్లలకు రోజూ వారి అందించే స్నాక్స్,ఆట వస్తువుల ను రిటైర్డ్ హిందీ పండిట్ వెంకటరెడ్డి గత 9 ఏళ్ళుగా వితరణ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం తీసుకురావడానికి అవసరమైన సహకారాన్ని రిటైర్డ్ టీచర్ సురేంద్ర రెడ్డి అందిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో దాతలను ఆయన అభినందించి,ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఈఆర్ టీలు ఎన్.వెంకట రాజేశ్వరీ,ఎస్.శ్యామలాదేవి, నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డి గారి మాదిగ పల్లి మీదుగా కలికిరికి వెళ్ళుపాత రహదారి రెండు రోజుల పాటు మూసివేత

**సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి**



కలికిరి జూన్ 17 మనం న్యూస్ : నూతన జాతీయ రహదారి నిర్మాణ పనుల కారణంగా కలికిరి పీలేరు మార్గంలోని తిమ్మారెడ్డి గారి మాదిగ పల్లి వద్ద నుండి కలికిరి కి వెళ్ళు పాత రోడ్డును రెండు రోజుల పాటు మూసివేస్తున్నట్లు కలికిరి పోలీస్ స్టేషన్ సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పీలేరు నుంచి కలికిరి ప్రయాణించు వాహనదారులు తిమ్మారెడ్డిగారి మాదిగ పల్లి వద్ద బ్రిడ్జి పై నుంచి వచ్చి యర్రబల్లి దగ్గరలో హైవే దిగి కలకడ మార్గంలో నుంచి కలికిరిలోకి ప్రవేశించాలని తెలిపారు. అదే విధంగా కలికిరి నుంచి పీలేరు వెళ్లే వాహనాలు కలికిరి కలకడ మార్గంలో బ్రిడ్జి వద్ద నుంచి హైవే గుండా పీలేరుకు వెళ్ళాలని తెలిపారు. ఇది పీలేరు మరియు కలికిరి ప్రజలు, వాహన డ్రైవర్లు గుర్తించాలని సూచించారు.

## శిరీషకుటుంబాన్నిపరామర్శించిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం



కుప్పం జూన్17 మనం న్యూస్: కుప్పం మండలం నారాయణపురం ఘటనలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిరీష కుటుంబాన్ని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి ఎస్ మునిరత్నం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయ, తెలుగు మహిళలు పరామర్శించారు. శిరీష కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. బాధితురాలి పిల్లల భవిష్యత్తుకు టీడీపీ భాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## ఎస్ పి డబ్ల్యు కళాశాల మ్యాగజైన్ ఆవిష్కరణ




తిరుపతి జూన్ 17 మనం న్యూస్: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మంగళవారం సభా కార్యక్రమంలో కళాశాల మ్యాగజైన్ ను ఆవిష్కరించ్చారు.ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్. తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థినులు మరియు అధ్యాపకులలోని సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయటానికి ప్రతి సంవత్సరం కళాశాల మ్యాగజైన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. ఇందులో వివిధ రకాల వ్యాసాలు, కథలు, సామాజిక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విద్యార్థి దశ నుంచే రచనలు చేయటాన్ని అలవాటు చేయటం ఈ మ్యాగజైన్ ఉద్దేశం అన్నారు. మ్యాగజైన్ కోఆర్డినేటర్ తెలుగు విభాగాధిపతి డాక్టర్. వి. కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినిలు తమ ఆలోచనలను కవితలు, వ్యాసాల వంటి ప్రక్రియల్లో రాయటాన్ని అలవాటు చేయడం లక్ష్యంగా మ్యాగజైన్ రూపకల్పన సాగుతోందన్నారు. రచనా శక్తిని పెంచుకోవటం వలన విద్యార్థినిలు భవిష్యత్తులో కవులు రచయిత్రులుగా పేరు తెచ్చుకుంటారన్నారు.మ్యాగజైన్ సభ్యురాలు డాక్టర్. సునీత మాట్లాడుతూ మ్యాగజైన్లోని విషయాలను చదవటం వల్ల విద్యార్థినులలో పఠనా శక్తి వృద్ధి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మ్యాగజైన్ కమిటీ సభ్యులు డాక్టర్ .శోభ, సుధాకర్, సైకాలజీ విభాగాధిపతి డాక్టర్. భద్రమణి స్టూడెంట్ కౌన్సిల్ ఇన్చార్జి డాక్టర్. జ్యోతి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు .

## కాలభైరవ స్వామి కి విశేష పూజలు



శ్రీకాళహస్తి జూన్ 17 మనం న్యూస్: దక్షిణ కాశీగా పేరు కాంచన శ్రీ కాళహస్తి పుణ్యక్షేత్రానికి క్షేత్రపాలకులుగా ఇక్కడ కాలభైరవ స్వామి విశేషం ఆలయంలోని కాలభైరవ స్వామి మూల విరాట్ కి మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్ విశేష పూజలు నిర్వహించారు ముందుగా కాలభైరవ స్వామి పంచలోహ మూర్తికి వివిధ సుగంధద్రవ్యాలతో అభిషేకాలు పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారికి దీప దూప నైవేద్యాలను సమర్పించి స్వామివారికి ఇష్టమైన మినప వడలతో మాలగా వేసి హారతులు సమర్పించారు అనంతరం స్వామివారి పంచలోహ మూర్తిని ఆలయములో ఊరేగింపు నిర్వహించి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించారు

## వసతి గృహాలను తనిఖీ చేసిన ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ



చౌడేపల్లి జూన్ 17 మనం న్యూస్: మండలంలోని వసతి గృహాలను ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ తనిఖీ చేశారు మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల బాలికల ఎస్సీ బాలుర బిసి వసతి గృహాల్లో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు బాలికల వసతి గృహంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు మరుగుదొడ్లు వంటగది తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు పారిశుద్ధ చర్యలు పాటించాలన్నారు పనుల్లో నాణ్యత పాటించాలని కాంటాక్ట్ టర్లకు సూచించారు అనంతరం వసతి గృహాలను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో డి ఈ సోమశేఖర్ శ్రీనివాస్ ఏఈఈ లు సురేష్ రెడ్డి చందన సిబ్బంది పాల్గొన్నారు

## వైష్ణవి మాతకు పంచామృతాభిషేకం



చౌడేపల్లి జూన్ 17 మనం న్యూస్: స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మంగళవారం సందర్భంగా ఉదయాన్నే పంచామృత అభిషేకం అనంతరం రంగురంగు పూల అలంకారంలో అమ్మవారి దర్శనాన్ని భక్తులకు అర్చకురాలు శ్రావణి కల్పించారు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు అనంతరం ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఉభయదారులు కాటిపేరికి చెందిన అనంత కుమార్ సతీమణి వరలక్ష్మి వ్యవహరించారు

## మలేరియా డెంగీ విష జ్వరాలపై అవగాహన... డిప్యూటీ డెమో కిరణ్ కుమార్



చంద్రగిరి,జూన్ 17 మనం న్యూస్ : ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అనుసరించి మలేరియా, డెంగీ మరియు డయేరియాపై ప్రజలు తప్పనిసరి అవగాహన కలిగివుండాలని దివ్యాటీ డెమో కిరణ్ కుమార్ అన్నారు. స్థానిక బీడి కాలనీలో మంగళవారం జరిగిన గ్రామ సమాఖ్య సమావేశంలో డయేరియా, దోమల నివారణా చర్యలు,లింగ నిర్ధారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల కారణంగా నీరు కలుషితమయ్యే అవకాశం వున్నందున ప్రతి కుటుంబం కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. ప్రతి కుటుంబం వారంలో ఒక్క రోజు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం అలవరుచుకోవాలన్నారు. ఆ రోజున పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడంతో పాటు ఎక్కడా వర్షపు నీరు నిల్వ లేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు.డయేరియా, డెంగీ వంటి వాటికి సకాలంలో చికిత్సలు అందించడం ద్వారా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చున్నారు.లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శివకుమారి,సిసి నసీఫ్ జాన్,ఆశా కార్యకర్త మోనిక,సంఘమిత్ర,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల సాధన కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరసన




పుంగనూరు జూన్ 17 మనం న్యూస్: తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికులు నిరసన వ్యక్తం చేశారుమున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు వెంటనే పెంచాలని కార్మికులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం ఒక గంట ప్రాంతంలో కార్మికులు సంఘం నిరసన వ్యక్తం చేసింది సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీతాలు పెంచాలని కారుణ్య నియామకాలను చేపట్టాలని ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 29 వేల రూపాయల మంజూరు చేయాలన్నారు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు

## రాయచోటి నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో అనుమానాస్పద స్థితి లో గుర్తు తెలియని శవం



రాయచోటి జూన్ 17 మనం న్యూస్: తల ముఖం చేతిపై రక్త గాయాలు సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులుఇక్కడ చంపారా లేదా బయట చంపే ఇక్కడికి తీసుకొచ్చి పడేసారా అన్న కోణంలో ఆరా పంచనామా నిమిత్తం బాడీని మార్చురీకి తరలించిన వైద్య సిబ్బంది కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్న పట్టణ పోలీసులు.

## రైతులువేరుశెనక్కాయల ను సద్వినియోగం చేసుకోవాలి



సుండుపల్లి జూన్ 17 మనం న్యూస్: మండలం రైతు సేవా కేంద్రం 2. ఈడిగ పల్లెలో రైతులకు రాయితీపై ఎర్ర వేరుశెనక్కాయలు కే సిక్స్ పంపిణీ చేశారు వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇప్పుడు కురుస్తున్న వర్షాలను ఉపయోగించుకుని అందరూ రైతులు వేరుశనగ విత్తనాలను వేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ విభాగం డిఎంఎంటి వీర నాగయ్య విహెచ్ఏ మల్లికార్జున తెలియజేశారు ఈ సంవత్సరం సకాలంలో ప్రభుత్వం ద్వారా విత్తన కాయలు పంపిణీ అవుతున్నాయని దీని వల్ల రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని విహెచ్ఏ మల్లికార్జున తెలపడం జరిగినది రైతుళ్ళందరూ కంది అలసంద సరిహద్దు పంటలుగా మొక్కజొన్న శబ్ద ఎర్ర పంటలుగా ఆముదాలు వేసు కోవాలని దీని వలన రైతులకు పురుగుల నుంచి తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చని వారు తెలియ చేశారు

## భారీగా నకిలీ రెవెన్యూ రికార్డులు, డీకేటీ పట్టాలు తయారు రంగంలోకి కలెక్టర్!



రాయచోటి జూన్ 17 మనం న్యూస్:రాయచోటి నియోజకవర్గంలో పోలీసులు రెవెన్యూ అధికారుల తనిఖీలు భారీగా నకిలీ రెవెన్యూ రికార్డులు డీకేటీ పట్టాలు స్వాధీనంఅన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో నకిలీ రెవెన్యూ రికార్డులు డీకేటీ పట్టాలు తయారు చేస్తున్న రెవెన్యూ సిబ్బందిపై జిల్లా యంత్రాంగం కొరడా ఝుళిపింది పక్కా సమాచారంతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నకిలీ దస్త్రాలను కలిగి ఉన్న సిబ్బంది ఇళ్లపై దాడులు చేయించారు రాయచోటి మండలం సిబ్యాలలో మాజీ వీఆర్వో నాగరాజు ఇంట్లో రెవెన్యూ అధికారులు పోలీసులు సోదాలు చేశారు వీఆర్వోగా పనిచేసిన నాగరాజు గతంలో భారీగా నకిలీ రెవెన్యూ రికార్డులు అడంగల్ డీకేటీ పట్టాలు తయారు చేసినట్లు గుర్తించారు ఆయన మరణించినా కుటుంబ సభ్యులు కూడా ఇదే పంథా కొనసాగిస్తున్నట్లు తేలడంతో ఆయన ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు నాగరాజు ఇంట్లో పెద్ద ఎత్తున నకిలీ రికార్డులు డీకేటీ పట్టాలు బయటపడ్డాయి రాయచోటి పట్టణంలోని డిప్యూటీ తహసీల్దార్ మరో రెవెన్యూ సిబ్బంది ఇంట్లోనూ సోదాలు చేస్తున్నారు ఇక్కడ కూడా నకిలీ పట్టాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది వీటిపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆరా తీస్తున్నారు భూముల ఆక్రమణదారుల నుంచి పెద్దమొత్తంలో డబ్బులు తీసుకుని రెవెన్యూ సిబ్బంది ఇలాంటి నకిలీ పట్టాలు సృష్టించినట్లు తెలుస్తోంది.

## తోతాపురి రకం మామిడి
# చిట్టచివరి కాయ అమ్మే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది



రైల్వే కోడూరు జూన్ 17 మనం న్యూస్ప్రభుత్వం అందించే 04 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దుటోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు మరియు పల్ప్ యూనిట్లకు సరుకు అందజేయబడుతుంది.తోతాపురి మామిడి పండించే రైతుల కోసం కలెక్టరేట్లో సమాచార కేంద్రం (24ఠ7) ఏర్పాటు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లాలో పండే తోతాపురి రకం మామిడి చిట్టచివరి కాయ అమ్ముడుపోయే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రభుత్వం అందించే 04 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దని టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు మరియు పల్ప్ యూనిట్లకు సరుకు అందజేయబడుతుందని తోతాపూరి మామిడి పండించే రైతుల కోసం కలెక్టరేట్లో సమాచార కేంద్రం (24ఠ7) ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారుమంగళవారం ఉదయం రైల్వే కోడూరు తాసిల్దార్ కార్యాలయంలో తోతపురి మామిడికి మద్దతు ధర పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ మన జిల్లాలోని రైతులు దాదాపు 10 వేల హెక్టార్లలో తోతాపురి రకం మామిడి పండిస్తున్నారని ఇప్పటికీ దాదాపు 50 శాతం వరకు పంట కొత పూర్తి అయిందని దాదాపు 25 వేల మెట్రిక్ టన్నులు వివిధ మార్కెట్లకు వెళ్లిపోయిందని తెలిపారు ఇంకనూ 25 వేల మెట్రిక్ టన్నులు పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు గత వారం వరకు ప్రతి రోజు 300 నుండి 400 మెట్రిక్ టన్నుల మామిడి మార్కెట్ కు వస్తుందని తెలిపారు గత రెండు రోజుల నుండి 600 మెట్రిక్ టన్నుల వరకు పంట వస్తుందని తెలిపారు ఇందులో 30 శాతం పంటను ఉత్తర భారతదేశం నుండి వచ్చే వ్యాపారులు ముఖ్యంగా గుజరాత్ మహారాష్ట్ర వ్యాపారులు తీసుకెళ్తున్నారని, మనకు దగ్గరలో ఉన్న తిరుపతి చిత్తూర్ పల్ప్ యూనిట్ లలో మిగిలిన 60 నుండి 70 శాతం పంట వ్యాపారుల ద్వారా వెళ్తుందన్నారు తోతాపూరి మామిడి పండించే రైతులు ఎటువంటి ఇబ్బంది పడకూడదని ముఖ్య మంత్రి వర్యుల నిర్ణయం మేరకు ప్రతి రైతుకు కేజీ కి రూ.4 చొప్పున వారికి మద్దతు ధర ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి 128 మార్కెట్లలో జిల్లాకు చెందిన వ్యవసాయ ఉద్యానవన శాఖ ఉద్యోగులను పెట్టి ఎక్కడెక్కడ ఎంత మామిడి వస్తుంది ఏ వ్యాపారి కొంటున్నారు ఎటువైపు వెళ్తుంది ఏ రైతు నుండి కొన్నారు తదితర వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు తద్వారా ఆయా రైతులు అమ్మిన ప్రతి కేజీకి సంబందించిన నగదు వారి ఖాతాలకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా రైతు లకు మనదగ్గర పండేటటువంటి తోతాపురి రకం మామిడి చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు ప్రింట్ ఎలక్ట్రానిక్ వారు కూడా అవగాహన కలిగి ఉండి రైతులందరికీ అవగాహన కల్పించాలన్నారు

ప్రభుత్వం వారు అందించే 4 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందనే అపోహ వలన ఎక్కువ మంది రైతులు పంటని కోత చేసి త్వరగా మార్కెట్ లో కి తీసుకొస్తున్నారని, పల్ప్ యూనిట్ యొక్క స్టోరేజ్ సామర్థ్యం ప్రొసెసింగ్ సామర్థ్యానికి మించి మనము తీసుకెళ్తే అక్కడ వెయిటింగ్ టైమ్ పెరుగుతుందన్నారు దానిని నివారించడానికి మామిడి రైతులందరూ నెమ్మదిగా పక్వానికి వచ్చినటువంటి కాయలను మాత్రమే తీసుకురావాలని ఆగస్టు మొదటి వారం వరకు చివరి కాయవరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు ఉద్యాన వాన శాఖ ద్వారా ఏ ఏ రైతు పంట ఎప్పుడు కోతకు వస్తుందో నిర్ణయించి వాటిని వ్యాపారులతో అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు

అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో ఒక సమాచార కేంద్రమును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇది 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు ఎప్పటివరకు పంట వస్తే అప్పటివరకు ప్రభుత్వం తోతా పురి రకం మామిడి పంటకు నాలుగు రూపాయల మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు ఉద్యాన వ్యవసాయ ఉద్యోగుల ద్వారా ప్రతి రైతుకు రైతు గ్రూపులకు ఫోన్ చేసి వారికి సమాచారాన్ని అందజేసి వారి దగ్గర పండే పంటను టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు పల్ప్ యూనిట్ లకు అందించడం జరుగుతుందని తెలిపారు .

## ప్రతి వినియోగదారుడు సోలార్‌ను వినియోగించండి: ఈ.ఈ.చంద్రశేఖర్ రెడ్డి



కలకడ జూన్ 17 మనం న్యూస్: ప్రతి విద్యుత్ వినియోగదారుడు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన వినియోగించుకోవాలని పీలేర్ ఏపీ డి సి ఎల్.ఈ.ఈ. వై చంద్రశేఖర్ రెడ్డి కోరారు మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ కేంద్రంలో వినియోగదారులతో ఏర్పాటుచేసిన అవగాహన ప్రోగ్రామ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు థర్మల్ విద్యుత్ వలన పలు ఉద్గారాలు పెరిగి వాతావరణం కాలుష్యం అవుతున్నదని రానున్న కాలంలో విద్యుత్ తోనే అన్ని వాహనాలు నడిచే అవకాశాలు ఉన్నాయని ప్రతి వినియోగదారుడు సోలార్ ప్యానల్ అమర్చి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీని వినియోగించుకొని మిగిలిన సొమ్మును బ్యాంకుల ద్వారా పొందవచ్చునని ఆయన తెలియజేశారు స్వతహాగా విద్యుత్తును ఉత్పత్తి చేసి మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునని తెలిపారు రాబోయే కాలంలో విద్యుత్తు రేట్లు ప్రభుత్వం పెంచినా వినియోగదారులకు ఇబ్బందులు కలగవన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో కోటి ఇండ్లకు సోలార్ విద్యుత్తును అమర్చడానికి 78 వేల కోట్లు రాయితీగా నిధులు విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు ప్రతి గ్రామంలో తమ శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని అవకాశాన్ని సద్విని చేసుకోవాలని పిలుపునిచ్చారు ప్రధానమంత్రి సూర్య ఘర్ కు సులభతరంగా తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక లోన్లు అందజేస్తామని యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ బాబు తెలిపారు ఇంటి పన్ను విద్యుత్ బిల్లు ఉంటే వెంటనే ఈ పథకానికి రుణం మంజూరు చేస్తామని వినియోగదారులకు తెలియజేశారు ఈ కార్యక్రమములో ఏ డి ఈ శివయ్య అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్ టిడిపి నాయకులు వినయ్ తుల్లా శేఖర నాయుడు తరిగొండ జిలాని తారకేశ్వర ఎనుగొండ పాలెం సర్పంచ్ మంజుల మనోహర్ రాజు లైన్ ఇన్స్పెక్టర్ మస్తాన్ వల్లి విజయ్ కుమార్ కంప

## కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ ని అరికట్టాలి



రాయచోటి జూన్ 17 మనం న్యూస్: గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు నాగేంద్ర నాయక్ చౌహాన్ డిమాండ్ నాగేంద్ర నాయక్ చౌహాన్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ల పేరుతో దోపిడికి గురి చేస్తున్నాయని అధిక ఫీజులు వసూలు చేసి పేద ప్రజల కడుపుకోడు తున్నారని అన్నారు తక్షణమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని విద్యా శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిద్రా వస్త లో ఉన్నారని నిద్రవస్త నుంచి మేల్కొని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపైన విచారణ చేపట్టి కఠినంగా చర్యలు తీసుకోవాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని నాగేంద్ర నాయక్ చౌహాన్ డిమాండ్ చేశారు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు అర్హత పరీక్ష పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తూ వ్యాపారం ముసుగులో యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు వేలాది రూపాయలు విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారని పలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు అయితే గుర్తింపు లేకుండా కొనసాగుతున్న అన్నారు కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలకు సిబిఎస్ఈ అనుమతులు లేనప్పటికీ అనుమతులు ఉన్నాయని చెప్పి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారనీ నాగేంద్ర నాయక్ చౌహాన్ అన్నారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఆర్ జె డి లు డి ఈ ఓ లు మామూళ్ల మత్తులో మగ్గుతున్నారని నాగేందర్ నాయక్ చౌహాన్ అన్నారు తక్షణమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని విద్యా శాఖ అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల పైన చర్యలు చేపట్టాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ఆందోళన లు చేస్తామని నాగేంద్ర నాయక్ చౌహాన్ రాష్ట్ర ప్రభుత్వం ను హెచ్చరించారు.

## యోగాంధ్ర ఏర్పాట్లలో రవాణా పార్కింగ్ సదుపాయాల పర్యవేక్షణ .

**ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సి.నారాయణ ప్రజాప్రతినిధులు**



విశాఖపట్నం జూన్ 17 మనం న్యూస్: 8000 బస్సుల పార్కింగ్ కోసం 70 ప్రత్యేక స్థలాలను గుర్తింపు

ఈ నెల 21 విశాఖపట్నంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా డే యోగాంధ్ర మహాసభలకు ఏర్పాట్లలో భాగంగా రవాణా పార్కింగ్ సదుపాయాలను సమీక్షించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా సాగుతున్నట్లు తెలిపారు

వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పార్కింగ్ సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు 8000 బస్సుల పార్కింగ్ కోసం 70 ప్రత్యేక స్థలాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రులు వెల్లడించారు

యోగాంధ్ర మహాసభలను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి మండిపల్లి తెలిపారు ఈ సందర్భంగా మంత్రులు యోగా సభల వేదికలు పార్కింగ్ ప్రదేశాలు ట్రాఫిక్ నియంత్రణ మార్గాలను పరిశీలించారు ప్రజల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లూ నిరంతరం పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ ప్రాసెసింగ్ చేయడానికి ఉండదు. రైతులు పక్వానికి వచ్చిన కాయలను కోసి ఫ్యాక్టరీలకు తరలించాలి ఫ్యాక్టరీల వద్ద ఆలస్యం అవుతున్నప్పుడు దయచేసి కాయలు కోతలు కొంతమేరకు ఆలస్యం చేయాలి లేనట్లయితే కాయలు కోసి ఫ్యాక్టరీ ముందు రెండు రోజులు మూడు రోజులు నిలపడం వల్ల కాయల నాణ్యత చెడు పోతుంది. పండు బారుతాయి. ఏ వారం ఎంత కాపు వస్తుంది, జూన్ మాసం, జూలై మాసం, ఆగస్టు మొదటి వారం లోపల మామిడికాయలు నాణ్యతగా ఉంటాయని తెలిపారు గత ఎనిమిది రోజుల నుంచి తోతాపూరి మామిడికాయలు 38 వేల టన్నులు ఫ్యాక్టరీలకు సరఫరా చేయడం జరిగింది. ప్రతి రైతు పండించిన చివరి మామిడికాయ వరకు, ఆగస్టు సీజన్ వరకు సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులు వెంటవెంటనే కాయలు కోసి ఫ్యాక్టరీలకు తరలించడం కాకుండా అందరూ రైతులకు అవకాశం వచ్చేలా సహకరించాలని మామిడి రైతులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నారాయణపురం గ్రామంలో మహిళపై జరిగిన దాడి ఘటనపై స్పందించిన జిల్లా ఇంఛార్జి మంత్రి మండిపల్లి.



రాయచోటి జూన్17 మనం న్యూస్:మహిళను చెట్టుకు కట్టేసి హింసించడం వంటి అమానుష చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం బాధితురాలి కుటుంబానికి న్యాయం జరుగేలా చూస్తాం నిందితుడిని ఇప్పటికే అరెస్ట్ చేయడం జరిగిందిమహిళల భద్రత మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి